1. సంఖ్యా భావనపై అవగాహన కోసం మీ 5 వ తరగతి గణిత పాఠ్యపుస్తకంలోని పేజి నెంబర్ 1 లో ఇచ్చిన పట్టికను చూడండి.

| బౌలర్ పేరు | దేశం | సెప్టెంబర్, 2012 వరకు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లలో తీసిన వికెట్ల సంఖ్య |
|---|---|---|
| మురళీధరన్ | శ్రీలంక | 1347 |
| షేన్ వార్న్ | ఆస్ట్రేలియా | 1001 |
| అనిల్ కుంబ్లే | భారత దేశం | 956 |
| కపిల్‌దేవ్ | భారతదేశం | 687 |
| వాల్ష్ | వెస్టిండీస్ | 519 |



పై పట్టికను చూసి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలో తెలుసుకుందాం.

అ. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ ఎవరు? తీసుకున్న వికెట్లు ఎన్ని?

మురళీధరన్ అత్యధిక వికెట్లు తీసుకున్నాడు.

మురళీధరన్ తీసుకున్న వికెట్లు=1347.

(ఎందుకనగా పట్టికలోని సంఖ్యలను పోల్చగా అన్నింటికన్నా పెద్ద సంఖ్య 1347)

ఆ. కపిల్ దేవ్ తీసుకున్న వికెట్ల కన్నా అనిల్ కుంబ్లే ఎన్ని ఎక్కువ వికెట్లు తీసుకున్నాడు?

అనిల్ కుంబ్లేతీసుకున్న వికెట్ల సంఖ్య=956

కపిల్ దేవ్ తీసుకున్న వికెట్ల సంఖ్య=687

అనిల్ కుంబ్లే తీసుకున్న ఎక్కువ వికెట్ల సంఖ్య=956-687=269.

ఇ. బౌలర్లు తీసుకున్న వికెట్ల సంఖ్య ఆధారంగా ఆ సంఖ్యలను ఆరోహణ మరియు అవరోహణ క్రమంలో రాయండి?

**ఆరోహణ క్రమం:** 519 < 687 < 956 < 1001 < 1347

(చిన్న సంఖ్య నుండి పెద్ద సంఖ్య కు రాయడాన్ని ఆరోహణ క్రమం అంటారు)

**అవరోహణక్రమం:** 1347 > 1001 > 956 > 687 > 519

(పెద్ద సంఖ్య నుండి చిన్న సంఖ్య కు రాయడాన్ని అవరోహణ క్రమం అంటారు.)

ఈ. 687 వికెట్లు తీసుకున్న బౌలర్ పేరేమిటి?

కపిల్ దేవ్.

ఉ. బౌలర్లు తీసుకున్న వికెట్ల సంఖ్యలను ఈ క్రింది సంఖ్యా రేఖపై చూపండి?

